CS (MAIN) Exam : 2017

STH–P–TLG

తెలుగు

పేపరు—I

(సాహిత్యం)

నిర్ణీత సమయం : మూడు గంటలు	గరిష్ఠ మార్కులు : 250

ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయచేసి కింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి.

ఇక్కడ ఎనిమిది ప్రశ్నలను రెండు భాగాలుగా విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద ఐదు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ మూడింటికైనా ప్రతి భాగం నుండి కనీసం ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా తెలుగులోనే రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచిపెట్టిన ఏ ఒక్క పుటను గానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

TELUGU

PAPER—I

(LITERATURE)

Time Allowed : Three Hours	Maximum Marks : 250

QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

Please read each of the following instructions carefully before attempting questions

There are EIGHT questions divided in two Sections.
Candidate has to attempt FIVE questions in all.
Question Nos. **1** and **5** are compulsory and out of the remaining, THREE are to be attempted choosing at least ONE question from each Sections.
The number of marks carried by a question/part is indicated against it.
Answers must be written in TELUGU.
Word limit in questions, wherever specified, should be adhered to.
Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION—A

1. క్రింది ప్రశ్నలకు సమాధానాలు *150* పదాలకు మించకుండా రాయండి : 10×5=50

(a) ద్రావిడ భాషలలో తెలుగుకు గల స్థానాన్ని వివరించండి.

(b) ద్రావిడ భాషల్లోని నామవాచకాలు, సంఖ్యావాచకాలను తులనాత్మకంగా విశ్లేషించండి.

(c) ఆంధ్రం, తెనుగు, తెలుగు పదాల చరిత్రను స్థూలంగా తెలియచేయండి.

(d) ప్రాచీనాంధ్ర శాసన భాషా పరిణామాన్ని విశదీకరించండి.

(e) గ్రాంథిక, వ్యవహారిక భాషావాదుల మధ్య జరిగిన చర్చను సమీక్షించండి.

2. *(a)* తెలుగు భాషా సాహిత్యాలపై ఆంగ్ల ప్రభావాన్ని విశదీకరించండి. 20

(b) తెలుగులో కనిపించే అన్యదేశ్యాల వల్ల కలిగే ప్రయోజనాలు తెల్పండి. 20

(c) మాండలికాలు ఎలా ఏర్పడతాయో వివరించండి. 10

3. *(a)* తెలుగు భాషను ప్రమాణీకరించడంలో ఎదురయ్యే సమస్యలను సహేతుకంగా తెల్పండి. 20

(b) క్రీ.శ. 1400 - 1599 మధ్యకాలంలోని శాసన భాషా పరిణామాన్ని వివరించండి. 20

(c) తెలుగులో జరిగిన అర్థపరిణామాలను ఉదాహరణ పూర్వకంగా వివరించండి. 10

4. *(a)* ఆధునిక భాషా వికాసాన్ని వివరించండి. 20

(b) భాషను ఆధునీకరించడంలో పత్రికలు, రేడియో, టి.వి. మాధ్యమాలు పోషించిన పాత్రను పరిశీలించండి. 20

(c) అనువాదంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలు తెల్పి, అనువాదం యొక్క ప్రయోజనాలను తెలియజేయండి. 10

SECTION—B

5. క్రింది ప్రశ్నలకు సమాధానాలు *150* పదాలకు మించకుండా రాయండి : 10×5=50

(a) భక్తిసాహిత్యంలో బమ్మెర పోతనకు గల స్థానాన్ని పరిశీలించండి.

(b) నన్నయ్యకు ముందున్న తెలుగు భాష స్థితిగతులను వివరించండి.

(c) తెలుగులో కనిపిస్తున్న మార్గ-దేశి సంప్రదాయాలను విశదీకరించండి.

(d) రామదాసు కీర్తనలలోని కవితా సౌందర్యాన్ని నిరూపించండి.

(e) దక్షిణాంధ్రయుగం నాటి కవుల భాషా విశేషాలను సమీక్షించండి.

Optional Province · optionalprovince.com

6. *(a)* 'తిక్కనాది కవులకు నన్నయ ఆది భిక్ష' - చర్చించండి. 20

(b) ఎర్రాప్రగడ కృతులను పరిచయం చేసి, కవితా విశేషాలను ఉగ్గడించండి. 20

(c) శ్రీనాథుని కవిత్వానువాద పద్ధతులను వివరించండి. 10

7. *(a)* నన్నెచోడుడు ప్రవేశపెట్టిన జాను తెనుగును గురించి వివరించండి. 20

(b) కావ్య, ప్రబంధ లక్షణాలను ఉదాహరణ పూర్వకంగా తెలియజేయండి. 20

(c) పాల్కురికి సోమన లఘు కృతులను సమీక్షించండి. 10

8. *(a)* ఆధునిక వచన సాహిత్య ప్రక్రియలను స్థూలంగా వివరించండి. 20

(b) నవ్య, భావ, అభ్యుదయ, విప్లవోద్యమ కవిత్వ లక్షణాలు తెలియజేయండి. 20

(c) శ్రీ శ్రీ, కృష్ణశాస్త్రి, దేవరకొండ బాలగంగాధర తిలక్ కవితా దృక్పథాలను విశ్లేషించండి. 10

★★★

Optional Province · optionalprovince.com